క్లుప్తంగా

పౌష్టికాహార కిట్ల పంపిణీ



బాలింతలకు పోషకాహార కిట్లను అందజేస్తున్న కాకుబాళ్ నగేష్ తదితరులు

ఆదోనిఅర్బన్: బాలల దినోత్సవం సందర్భంగా బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసినట్లు ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కాకుబాళ్ నగేష్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆవోపా ఆధ్వర్యంలో మాతాశిశు ఆస్పత్రిలో బాలింతలు, గర్భిణులకు 125 కిట్లు పంపిణీ చేశారు. ఈ కిట్లలో పండ్లు, పోషకాహార పదార్థాలు ఉన్నాయన్నారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కిట్లు అందజేసినట్లు వారు తెలిపారు. ఆవోపా ఆదోని పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, కార్యదర్శి మిర్యాల శ్రీధర్, ఉపాధ్యక్షులు ప్రతాప్, ఈరన్నశెట్టి, రాంప్రసాద్, రంగ, బుశెట్టి సురేష్, మమతాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పుస్తకాలు..



చిన్నారులతో ఆవోపా సభ్యులు

ఆదోనిఅర్బన్: బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆవోపా ఆధ్వర్యంలో బడి పిల్లలకు పుస్తకాలు, కలరింగ్ కిట్లు, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ మేరకు ఆవోపా, మహిళా విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని బార్‌పేటలోని వెంకటేశ్వర స్కూల్‌లోని చిన్నారులకు కిట్లు పంపిణీ చేసినట్లు అధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, కార్యదర్శి మిర్యాల శ్రీధర్ తెలిపారు. చిన్నారులు బాగా చదువుకోవాలని సూచించారు. పాఠశాల నిర్వాహకులు శ్రీనివాస్, ఆవోపా ఉపాధ్యక్షులు ప్రతాప్, ఈరన్నశెట్టి, రంగ, రామ్‌ప్రసాద్, మమతాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా పేదలకు వరం

కౌతాళం: వైఎస్సార్ బీమ పేదలకు వరం అని కరణి గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు గోవిందు అన్నారు. మండల పరిధిలోని కరణి గ్రామంలో ఇటీవల పూజారి వీరేష్ మృతి చెందాడు. అతని పేరిట వైఎస్సార్ బీమా నమోదై ఉండడంతో తక్షణ సహాయం కింద మంజూరైన రూ.10 వేలను నామినీగా ఉన్న భార్య ఆంజినమ్మకు మంగళవారం అందజేశారు. మిగతా నగదు త్వరలో నామినీ బ్యాంకు ఖాతాలో జమఅవుతుందని చెప్పారు. గ్రామ నాయకులు, వలంటీర్లు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడికి గాయాలు

కోసిగి: మండల కేంద్రంలో రంగప్ప గట్టు వద్ద నివాసం ఉంటున్న పెండేకంటి మోహన్, నీలమ్మ దంపతుల కుమారుడు మహేష్‌కు రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. మంగళవారం సాయంత్రం గ్రామ శివారులోని పొలం నుంచి ఇంటికి నడిచి వస్తుండగా ఇసుక లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ లారీ ఢీకొంది. దీంతో బాలుడికి గాయాలయ్యాయి. తండ్రి వెంటనే ఆ బాలుడిని కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో ఆదోని ఆస్పత్రికి తరలించారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, సీతారామిరెడ్డి

మంత్రాలయం: పట్టణంలో వినాయక చవితి రోజున విద్యుదాఘాతానికి గురై పవన్ అనే యువకుడు మృతి చెందిన విషయం విదితమే. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, టీటీడీ పాలక మండలి సభ్యుడు వై.సీతారామిరెడ్డి మంగళవారం రూ.40 వేలు ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైఎస్సార్ సీపీ మండల నాయకులు వెంట ఉన్నారు.

డయాబెటీస్‌ను నిర్లక్ష్యం చేయొద్దు

ఆదోనిఅర్బన్: లయన్స్ క్లబ్, ఆవోపా ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో డయాబెటిస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్, పట్టణాధ్యక్షుడు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో డయాబెటీస్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డయాబెటీస్ వ్యాధి రోజు రోజుకు ఎక్కువ అవుతోందన్నారు. దీని వల్ల రక్తంలో చక్కెరస్థాయిలు పెరిగి అనేక అవయవాలు పాడవుతాయన్నారు. ఈ వ్యాధి దరిచేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లయన్స్ క్లబ్, ఆవోపా ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ఉచితంగా రక్త పరీక్షలు చేయిస్తున్నట్లు చెప్పారు. అనంతరం సతీష్ మెడిక్యూర్ ఆస్పత్రి ఆవరణలో ఉచితంగా రక్త పరీక్షలు, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ ప్రసాదరావు, ఈసీ మెంబర్ వనపరాజు, ఆవోపా అధ్యక్షుడు శ్రీనాథ్‌గుప్తా, కార్యదర్శి సతీష్, మహిళా విభాగ్ అధ్యక్షురాలు మమత తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్ర భవిష్యత్తు



సచివాలయ కన్వీనర్లకు కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, సీతారామిరెడ్డి



సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



కౌతాళంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆదోనిలో లబ్ధిదారురాలికి సంక్షేమ క్యాలెండర్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



కోసిగిలో జెండావిష్కరణ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మంత్రాలయం: రాష్ట్ర భవిష్యత్తు కోసం మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మంత్రాలయం సచివాలయం–3 పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని టీటీడీ పాలక మండలి సభ్యుడు వై.సీతారామిరెడ్డితో కలిసి నిర్వహించారు. ముందుగా రాఘవేంద్ర సర్కిల్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడినుంచి వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు భీమారెడ్డి, ఇన్‌చార్జ్ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. రాఘవేంద్రపురం ప్రధాన రోడ్డులో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిని సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ప్రతి గడపకు వెళ్లి గత ప్రభుత్వ పనితీరు, ప్రస్తుత పరిపాలన తీరును క్షుణ్ణంగా వివరించి ప్రజల మద్దతు సేకరించాలన్నారు. సీఐ శ్రీనివాసులు, ఎస్‌ఐ వేణుగోపాల్‌రాజ్, నాయకులు మల్లికార్జున, పులికుక్క రాఘవేంద్ర, రాగవేంద్రాచారి, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిటౌన్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, పట్టణ కన్వీనర్ మధుసూదన్ శర్మ, క్లస్టర్–1, 2 అధ్యక్షులు దేవా, మధుసూదన్‌శర్మ, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ నియాజ్‌అహ్మద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 14వ వార్డులో 'వై ఏపీ నీడ్స్ వైఎస్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా చైర్‌పర్సన్ బోయ శాంత పార్టీ జెండాను ఎగురవేశారు. ఆ వీధిలోని ప్రజలు, మహిళలు, పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరించారు. నాలుగన్నరేళ్లలో 14వ వార్డులో రూ.18 కోట్లతో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చిన జగనన్న మరోసారి ముఖ్యమంత్రి ఎందుకు కాకూడదని సమావేశానికి హాజరైన వారిని ప్రశ్నించగా ప్రజలందరూ జగనన్నే మళ్లీ సీఎం కావాలని, 'జై జగన్ – జైజై జగన్', నువ్వే కావాలి ఏపీకి సీఎం అంటూ నినదించారు. నాలుగన్నరేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను బోర్డు ద్వారా అసిస్టెంట్ కమిషనర్ అనుపమ వివరించారు. ముస్లీం, మైనార్టీ నాయకులు సికిందర్, అంద్, నజీర్‌వలీ, నాయకులు తాయన్న, ఆనంద్, ఇస్మాయిల్, కౌన్సిలర్ చలపతి తదితరులు పాల్గొన్నారు.

కౌతాళం: వైఎస్సార్‌సీపీ పాలనలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందాయని పార్టీ మండలాధ్యక్షుడు ప్రహ్లాదచారి, ఎంపీడీఓ సుబ్బారాజు పేర్కొన్నారు. కౌతాళం సచివాలయం–3లో మంగళవారం 'ఆంధ్రప్రదేశ్‌కు సీఎం వైఎస్ జగన్ మళ్లీ ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పాల్ దినకర్ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల వల్ల ఎంత మంది లబ్ధిపొందారో తెలుపుతూ సంక్షేమ వివరాల బోర్డును గ్రామ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సచివాలయాల కన్వీనర్ వెంకటరామిరెడ్డి, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, ఎంపీటీసీ అనిత పాల్గొన్నారు.

చంద్రబాబును ప్రజలు నమ్మరు

కోసిగి: ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడును రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరని జేసీఎస్ మండల కన్వీనర్ పి.మురళీ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం కోసిగి సచివాలయం–3 పరిధిలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు బెట్టన గౌడ, ఎంపీపీ ఈరన్న, గ్రామ సర్పంచ్ అయ్యమ్మ ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం చేపట్టారు. ముందుగా గాంధీనగర్ కాలనీ నుంచి కార్యకర్తలు, అభిమానులతో కలిసి సచివాలయం–3 వరకు పార్టీ జెండాలతో భారీ ర్యాలీ చేపట్టారు. సచివాలయం పరిధిలోని నాడుగేని వీధిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయానికి వెళ్లి సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ప్రారంభించారు. సచివాలయం–3 పరిధిలో ఇంటింటికీ తిరిగి గత చంద్రబాబు పరిపాలన, ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన వ్యత్యాసాన్ని వివరిస్తూ ప్రజల మద్దతు సేకరించారు. ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షుడు నాడుగేని నరసింహులు, నాగరాజు, భీమక్క, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు



మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ వి.నాగలక్ష్మి

ఆదోనిరూరల్: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ఆదోని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.నాగలక్ష్మి అన్నారు. ఈ మేరకు మంగళవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదోనిలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మెజిస్ట్రేట్ మాట్లాడుతూ బాలల హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ముందుకెళ్లాలని సూచించారు. తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయాలన్నారు. అనంతరం చట్టాల వల్ల తమకు కల్పిస్తున్న సదుపాయాలు, వాటి ఉపయోగాల గురించి సీనియర్ న్యాయవాది శివకుమార్‌స్వామి బాలికలకు వివరించారు. న్యాయవాదులు లోకేష్, రామాంజనేయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు



సహకార జెండాను ఎగురవేస్తున్న చైర్మన్ రాచోటి సుబ్బయ్య, వైస్ చైర్మన్ బి.లక్ష్మణ్‌శెట్టి తదితరులు



ఆర్లబండలో జెండాను ఆవిష్కరిస్తున్న సంఘం అధ్యక్షుడు నాడుగేని నరసింహులు

ఆదోనిఅర్బన్: పట్టణంలోని శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ కో–ఆపరేటివ్ బ్యాంకు ఆవరణలో మంగళవారం బ్యాంకు చైర్మన్ రాచోటి సుబ్బయ్య, వైస్ చైర్మన్ బి.లక్ష్మణ్‌శెట్టి ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తామని చెప్పారు. మొదటి రోజు అంకితభావంతో విధుల నిర్వహణ అనే విషయంపై ఖాతాదారులకు వివరించడం జరిగిందన్నారు. ప్రతి పనిలో పట్టుదల, అంకితభావంతో పనిచేస్తే విజయం సాధ్యమవుతుందన్నారు. ఖాతాదారులు తీసుకున్న రుణాలకు సంబంధించి సకాలంలో నెలసరి వాయిదాలు చెల్లించి బ్యాంకు అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. డైరెక్టర్, సీఈఓ, సిబ్బంది పాల్గొన్నారు.

కోసిగి: మండల పరిధిలోని ఆర్లబండ సహకార పరపతి సంఘం కార్యాలయంలో 70వ సహకార వారోత్సవాలను సంఘం అధ్యక్షుడు నాడుగేని నరసింహులు, సీఈఓ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు నాడుగేని నరసింహులు చేతుల మీదుగా జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘం పరిధిలో దీర్ఘకాలిక రుణాలు, స్వల్పకాలిక రుణాలు, రైతు నేస్తం, రాజన్న చేయూత కింద 1024 మంది రైతులకు దాదాపు రూ.22 కోట్లు రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. రుణాలు సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఆహర్నిశలు శ్రమిస్తోందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సహకారంతో రైతులకు విరివిగా రుణాలు అందించి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సంఘం సభ్యులు, అసిస్టెంట్లు హరినాథ్, హేమంత్ పాల్గొన్నారు.

ఎస్ఎస్ ట్యాంకు పరిశీలన



మరమ్మతు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్, ఎంఈ, డీఈలు

ఆదోనిటౌన్: ఆదోని పట్టణానికి తాగునీటిని అందించే బసాపురం ఎస్ఎస్ ట్యాంకులో జరుగుతున్న మరమ్మతు పనులను మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, ఎంఈ రాధాకృష్ణ, డీఈ రవికుమార్, ఏఈలు రాజశేఖర్‌రెడ్డి, కృపాకర్ మంగళవారం పరిశీలించారు. మరమ్మతు పనులు, ఎల్లెల్సీ కెనాల్ నుంచి పంపింగ్ అవుతున్న రా వాటర్‌ను పరిశీలించారు. నీటిని నెలాఖరులోగా నింపుకునే విధంగా చర్యలు తీసుకున్నామని కమిషనర్ తెలిపారు. అలాగే మరమ్మతు పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మరమ్మతు పనుల నేపథ్యంలో రా వాటర్ పంపింగ్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతుందన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేస్తే వాటర్ పంపింగ్ వేగవంతం చేస్తామన్నారు. అదనపు మోటార్ల సాయంతో నీటి పంపింగ్ చేసి చెరువును నింపుతామని చెప్పారు.

మద్యం విక్రేత అరెస్ట్

ఆదోనిరూరల్: మండలంలోని కె.నాగలాపురం గ్రామానికి చెందిన ఎరుకల చెరువు రామాంజనేయులు ఇంటి వద్ద ఏపీకి చెందిన గోల్డెన్‌పెర్ల్ విస్కీ మద్యం బాటిళ్లను అక్రమంగా విక్రయిస్తుండగా అరెస్టు చేసినట్లు ఆదోని రూరల్ ఎస్‌ఐ ఎర్రిస్వామి మంగళవారం విలేకరులకు తెలిపారు. సదరు వ్యక్తి నుంచి 8 (180 ఎంఎల్) పరిమాణం గల ఆంధ్ర మద్యం బాటిళ్లను పోలీసు ప్రొసీడింగ్స్ మేరకు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఆదోనిరూరల్: ఆదోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గీతావాణి తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, కో–ఆప్షన్‌మెంబర్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొంటారని, అన్నిశాఖల అధికారులు ప్రగతి నివేదికలతో హాజరుకావాలన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

పెద్దకడబూరు: స్థానిక గ్రంథాలయంలో మంగళవారం ఎంఈఓ రామ్మూర్తి, లైబ్రేరియన్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ముందుగా మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయాల సేవలను వివరించారు. బుధవారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పాఠకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే గ్రామాల అభివృద్ధి



భరత్‌నగర్‌లో మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



కోసిగిలో లబ్ధిదారురాలికి సంక్షేమ క్యాలెండర్ అందజేస్తున్న పి.మురళీమోహన్ రెడ్డి

ఆదోనిరూరల్: వైఎస్సార్‌సీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడిందని, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రజా సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎంపీడీఓ గీతావాణి ఆధ్వర్యంలో మేజర్ గ్రామ పంచాయతీ మండిగిరిలోని భరత్‌నగర్, శాంతి ఎస్టేట్ కాలనీల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామ పంచాయతీలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు రూ.11.29 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. సచివాలయం నిధులు రూ.21.80 లక్షలతో డ్రెయినేజీ కాలువలు, సీసీ రోడ్ల పనులు చేపట్టామన్నారు. మండిగిరిలో 800 ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, కొత్త విద్యుత్ స్తంభాలు 40 మంజూరు చేయించడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి కుళాయి వేసేందుకు రూ.65 లక్షలతో జలజీవన్ పథకం ద్వారా పైపులైన్ వేసేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. అన్ని పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శేషిరెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు కల్లుపోతుల సురేష్, నాయకులు ఉలిగప్ప, కార్తీక్, రాజు, రామలింగేశ్వరయాదవ్, రేణుక, శ్రీలక్ష్మి, కల్పవల్లి,కామాక్షి తిమ్మప్ప, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఈఓపీఆర్డీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న ధ్యేయం

కోసిగి: పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని జేసీఎస్ మండల కన్వీనర్ పి.మురళీమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు కోసిగి సచివాలయం–5 పరిధిలో స్థానిక నాయకులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రభుత్వ పరిపాలన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అర్హతే ప్రామాణికంగా ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలకు సైతం సంక్షేమ పథకాలు చేరాయని వివరించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నకే దక్కుతుందన్నారు. జగనన్న సంక్షేమ పాలన పట్ల ప్రజలందరూ సంతోష వ్యక్తపరుస్తున్నారన్నారు. స్థానికులతో చర్చించి గ్రామ సచివాలయానికి మంజూరైన నిధులతో కాలనీలో ప్రజల సౌకర్యార్థం చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించారు. అనంతరం కోసిగి కడపాళెం వీధిలో నూతనంగా నిర్మించిన దర్గాను ప్రారంభించారు. దర్గా అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రూ.లక్ష విరాళంగా అందించారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బెట్టన గౌడ, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షుడు నాడుగేని నరసింహులు, ఎంపీపీ ఈరన్న, సర్పంచ్ అయ్యమ్మ, మహంతేష్ స్వామి, కోసిగయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం



నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత తదితరులు

ఆదోనిఅర్బన్: పట్టణంలోని గ్రంథాలయంలో మంగళవారం 56వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటగా మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత పూలమాల వేసి నివాళులర్పించారు. మిషన్ స్కూల్ బాలలు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. గ్రంథాలయాల సేవలు, ఉపయోగాలు, సద్వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని, గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రిటైర్డ్ హెచ్‌ఎం ప్రసాద్ చాచా నెహ్రూ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచి పెట్టారు. సీనియర్ అసిస్టెంట్ శ్వేతారెడ్డి, గ్రంథాలయ గ్రేడ్–1 ఆఫీసర్ కె.సుజాత తదితరులు పాల్గొన్నారు.

తీరనున్న నీటి కష్టాలు



నీటి సరఫరా ట్రయల్‌ను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కోసిగి: దశాబ్దాల కాలంగా కోసిగి ప్రాంతంలో నెలకొన్న తాగు, సాగునీటి కష్టాలు నెరవేరనున్నాయని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ పి.మురళీమోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు పులికనుమ నుంచి ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేసి నీటి సరఫరా ట్రయల్‌ను స్థానిక నాయకులతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోసిగి ప్రాంతానికి తాగు, సాగునీటి వసతి లేక ప్రజలు తీరని అవస్థలు పడేవారన్నారు. గత ఎన్నికల సమయంలో ప్రజలు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఆయన కుమారుడు వై.ధరణీధర్ రెడ్డిని తాగు, సాగునీరు అందించాలని కోరారు. ఈ మేరకే సమస్యను ఎమ్మెల్యే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విన్నవించారు. సీఎం సానుకూలంగా స్పందించి తగిన నిధులు కేటాయించి పనులు వేగవంతంగా చేయాలని ఆదేశించారు. అందులో భాగంగా పులికనుమ మిగులు బడ్జెట్ రూ.6 కోట్లతో తాగు, సాగునీటి పైప్‌లైన్ పనులు శ్రీకారం చుట్టారు. పైప్‌లైన్ పనులు పూర్తి కాగా మంగళవారం నీటి సరఫరా ట్రయల్ చేపట్టారు. పైప్‌లైన్ నుంచి నీరు ప్రవహించడంతో రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. మైనర్ రిపేర్లు చేయించి త్వరలో కోసిగికి తాగు, సాగునీటిని అందిస్తామన్నారు. అలాగే భూగేని చెరువు వద్ద ఫిల్టర్‌బెబెడ్స్ ఏర్పాటు చేసి తాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. నీటి సమస్య పరిష్కారం కావడంతో ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా బాలల దినోత్సవం

ఆదోని సెంట్రల్: ఆదోని పట్టణంలోని అయా పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్ఆర్ లేబర్ కాలనీలోని పురపాలక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రమేష్ నాయుడు అధ్యక్షతన మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. దేశ తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూకు చిన్న పిల్లలంటే ఎంతో ప్రేమని, ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అలాగే పట్టణంలోని కిలిచిన్ పేట పురపాలక ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సునిల్ రాజ్‌కుమార్ అధ్యక్షతన నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పలు పాఠశాలల్లో పిల్లలు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు.

వలసలు వద్దు.. ఉపాధి కల్పిస్తాం



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జాయింట్ కమిషనర్ శివప్రసాద్

కోసిగి: వలస వెళ్లకుండా ఉన్న ఊళ్లోనే ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ కమిషనర్ శివప్రసాద్ సూచించారు. మంగళవారం కోసిగి 3వ వార్డులోని మారెమ్మ దేవి ఆలయం వద్ద వ్యవసాయ కూలీలతో సమావేశమై ఉపాధి హామీ పథకంపై అవగాహన కల్పించారు. స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పనులు లేకపోవడంతో బతుకుదెరువు వలస వెళుతున్నారని, పిల్లలను వెంట తీసుకెళ్లి వారి జీవితాలు నాశనం చేస్తున్నారన్నారు. గ్రామంలో ఉండి ఉపాధి పనులు చేసుకుంటూ పిల్లలను బాగా చదివిస్తే బంగారు భవిష్యత్తు అందించిన వారవుతారని సూచించారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఆహర్నిశలు కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో వర్షభావ పరిస్థితుల కారణంగా 103 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించిందన్నారు. ఆయా మండలాల్లో ఉపాధి పని దినాలు 150 రోజులు కల్పించనున్నట్లు చెప్పారు. ప్రతి వారం కూలీల బ్యాంకు ఖాతాలో వేతనం జమ చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, ఏపీడీ లోకేశ్వర్, ఏపీఓ జయరాం, మద్దయ్య, టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పెద్దకడబూరు: బోరు బావులు ఉన్నవారే గాకుండా వర్షాధార పొలాల్లో పండ్ల తోటలను సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలని పంచాయతీరాజ్ జాయింట్ కమిషనర్ శివప్రసాద్ కోరారు.మండల పరిధిలోని గవిగట్టు గ్రామంలో జరుగుతున్న ఫీడర్ ఛానల్ ఉపాధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాధార పొలాల్లో కూడా పండ్ల తోటలు పెంచుకుంటే మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వం సాయం అందిస్తుందన్నారు. చెట్లకు గుంతలు తీయడం, ఎరువులు, కలుపు తీయడం, నీరు పెట్టి మొక్కలను బతికించుకోవడం కోసం 60 మొక్కలకు రూ.1800 చొప్పున ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఏపీడీ లోకేశ్వర్, ఏపీఓ రామన్న, ఈసీ ఖాదర్ బాష, టీఏ గిడ్డయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేష్ తదితరులు ఉన్నారు.